శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/





విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com






విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట.. మధ్యంతర ఉత్తర్వులు జారీ 2లో



కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై నేడు 'సుప్రీం' తీర్పు.. 2లో



అమెరికా దౌత్యవేత్త డొనాల్డ్ లూతో రాహుల్ గాంధీ భేటీ.. 3లో



సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ ఇంట్లో గణేశ్ పూజకు ప్రధాని మోదీ... చెలరేగిన తీవ్ర రాజకీయ దుమారం 3లో

# చందాలు అందరివి..
# అమ్మోరు కొందరిదే?

- అంబర్ పేట మహంకాళి సేవకు ఇష్టపోట్లకు... నో
- ఇష్టం లేక పోయినా ..ఒత్తిడి భరించలేక సభ్యత్వ నమోదుకు ఓకే
- బలిగంప తిరిగే ప్రాంతాల వారికే మెంబర్ షిప్
- అది కూడా 72 ఏండ్ల నాటి స్థానికత రుజువులు చూపించాలట..
- హైదరాబాద్ నడి బొడ్డులో.. ప్రస్తుతం ఊర్లలో కూడా లేని వింత నిర్ణయాలు
- దేవస్థాన సేవా సమితి కండిషన్స్ అప్లైపై జోరుగా మరో చర్చ





చందాలు మాత్రం అందరివి కావాలంట..

**తెలంగాణ బోనాల జాతరలో హైదరాబాద్ నగరంలోనే మూడో స్థానం సంపాదించుకున్న అంబర్ పేట మహంకాళీ ఆలయానికి ఏడు దశాబ్ధాలుకు పైగా చరిత్ర కలిగి ఉన్న విషయం తెలిసిందే...అయితే 1950 సంవత్సరంలో ఏర్పడ్డ అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మాణమైన అంబర్ పేట మహంకాళీ ఆలయంలో 1953లో అమ్మవారిని ప్రతిష్టించి ఘనంగా తొలి బోనాల జాతర వేడుకలు నిర్వహించారు. నాటి నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా బోనాల వేడుకలు నిర్వహిస్తున్నారు. కాగా దాదాపు 20 ఏండ్ల క్రితం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన అంబర్ పేట దేవస్థాన సమితి ప్రతినిధులకు ప్రస్తతం ఇష్టం లేక పోయినా స్థానిక భక్తుల ఒత్తిడి మేరకు ఇటీవల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే దాదాపు రెండేండ్ల కింద ఏర్పడ్డ అంబర్ పేట దేవస్థాన సేవా సమితి కొత్త పాలక వర్గం సభ్యత్వ నమోదులో గత గత 70 ఏండ్ల క్రితం కూడా లేని విధంగా వింత కండిషన్లు పెట్టింది. చందాలు అందరివి కావాలె..కానీ సభ్యత్వం మాత్రం కొందరికేనంటూ సేవా సమితి ప్రతినిధుల తీరుపై 'ఇయ్యాల్టి న్యూస్' ప్రత్యేక వరుస కథనం...**

**– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12**

## సభ్యత్వ నమోదు తీరుపైనా జోరుగా మరో చర్చ

ఓ వైపు మంహకాళీ అమ్మవారి నిధులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రస్తత అంబర్ పేట దేవస్థాన సేవా సమితి తీరుపై అంబర్ పేట వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతుంటే..మరో వైపు కొత్త సభ్యులను చేర్చుకోవడంలో పెట్టిన వింత నిబంధనలు చూస్తే ఎవరైనా షాక్ కావాల్సిందే...ఇక గతం లోకి ఒక్క సారి వెళితే ..1953 సెప్టెంబర్ 3వ తేదీన అత్యంత భక్తిశ్రద్ధలతో అంబర్ పేట మహంకాళీ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. తొలి బోనాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. నాటి నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా ధూంధాంగా బోనాల జాతరతో పాటు ఇతర అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్న గత 20 ఏండ్ల క్రితం చివరి సారిగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక భక్తుల ఒత్తిడి మేరకు ఇటీవల చేపట్టారు.అయితే ఈ సభ్యత్వ నమోదు తీరు పై ప్రస్తుతం అంబర్ పేట వ్యాప్తంగా మరో చర్చ జోరుగా సాగుతోంది.

## బలిగంప తిరిగే ప్రాంతాల వారికేనట..
## ప్రస్తుతం ఊర్లల్లో కూడా లేని వింత నిర్ణయాలు

అంబర్ పేట దేవస్థాన సేవా సమితిలో సభ్యత్వ నమోదులో అప్పట్లో గ్రామ పెద్దలు కూడా పెట్టని నిబంధనలు తాజాగా అమలు చేస్తున్నారు. అప్పట్లో పెద్ద గ్రామమైన అంబర్ పేట ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో నడి బొడ్డుగా మారింది. అయినా ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో కూడా లేని విధంగా సభ్యత్వ నమోదుకు పెద్దలు వింత నిర్ణయాలు తీసుకున్నారు. సభ్యత్వ నమోదుకు 1950 నుంచి స్థానికతను నిరూపించుకోవడంతో పాటు అమ్మవారి బోనాల జాతరలో బలిగంప తీసుకువెళ్లే ప్రాంతాల వారికి మాత్రమే నంటూ కండిషన్ పెట్టారు. దీంతో బలిగంప తిరిగే ప్రాంతాల్లో కూడా పుట్టి పెరిగిన వారు కాస్త బార్డర్ దాటి నివాసమున్నా వారికి సభ్యత్వం కల్పించక పోవడం విడ్డూరంగా ఉందని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. అలాంటప్పుడు మహంకాళీ ఘటం అంబర్ పేట పురవీధుల్లో ఎందుకు ఊరేగిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## చందాలు మాత్రం అందరివి కావాలంట..

కోరిన కోర్కెలు తీర్చే అంబర్ పేట మహంకాళీ అమ్మవారికి వేలాది మంది భక్తులు కాగా ..ఇందులో చాలా మంది దాతలు ఇచ్చే విరాళాలతోనే ఆలయ ఉత్సవాలతో పాటు నిర్వహణ జరుగుతోంది. దీంతో పాటు ప్రతి ఏటా పలువురు దాతల నుంచి పెద్ద ఎత్తున రూ.లక్షల్లో చందాలు వసూలు చేస్తుంటారు. కానీ సభ్యత్వ నమోదు విషయంలో అంతా మేమే అంటూ నియంత పోకడలకు పోతున్నారు.ఆలయం వద్ద ఆధిపత్యం సాగిస్తూ మాకు మాత్రమే అమ్మవారు అన్న చందంగా వ్యవహరిస్తూన్నారంటూ పలువురు ఆరోపిస్తుండగా కనీసం అమ్మవారి ఘటం తిరిగే ప్రాంతాల్లో నివసించే స్థానికులకైనా సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

**సభ్యత్వానికి అక్షరాల రూ.5 వేలంట..**
**ఎంత ఎక్కువిచ్చినా తీసుకుంటరంట..**
**మొత్తం కొత్త సభ్యుల వద్ద వసూలు చేసిన మొత్తం ఎంతంటే ..?**
**దీనికీ ఓ లెక్కుందంటూ దేవస్థాన సేవాసమితి క్లారిటీ...**

రేపు శనివారం'ఇయ్యాల్టి న్యూస్' వరుస కథనం

ఏఐసీసీ చీఫ్ ఖర్గేతో సీఎం రేవంత్ భేటీ..

## కేబినెట్ విస్తరణపై చర్చ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులతో పాటు పార్టీ సంస్థాగత అంశాలపై ఇద్దరితో చర్చించారు. వీలైనంత తొందరగా కేబినెట్ విస్తరణను చేయాలని భావిస్తున్న అంశాన్ని వారికి వివరించి ఎవరెవరికి చోటు కల్పించనున్నదీ చర్చించినట్లు పార్టీ వర్గాల సమాచారం. ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకునే అంశాన్ని వివరించి గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను గుర్తుచేసినట్లు తెలిసింది. పీసీసీ చీఫ్‌గా మహేశ్‌కుమార్ గౌడ్ ఖరారు కావడంతో దానికి కొనసాగింపుగా కేబినెట్‌లో చోటు కల్పించేందుకు జిల్లాలు, సామాజికవర్గాల ఈక్వేషన్స్ పై అభిప్రాయాన్ని పంచుకున్నట్లు తెలిసింది. గత సమావేశాల్లో ఆశావహులతో పాటు పీసీసీ, మంత్రులు, సీనియర్ లీడర్ల అభిప్రాయాలకు అనుగుణంగా కేబినెట్‌లోకి ఎంపిక చేసుకునేవారి వివరాలను ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో చర్చించినట్లు తెలిసింది. కొన్ని కీలకమైన కార్పొరేషన్లకు నామినేటెడ్ పోస్టుల్ని సైతం భర్తీ చేయాల్సి ఉన్నందున కేబినెట్‌లోకి రావాలని కోరుకున్నా స్థానం దక్కనివారికి ఈ పదవులతో సంతృప్తిపర్చే అంశాలను వెల్లడించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తో సమావేశమై రాష్ట్రానికి వరద సాయాన్ని అందించే విషయాన్ని చర్చించనున్నట్లు వార్తలు వచ్చినా ఆశించినట్లుగా అవి సాకారం కాలేదు. పీసీసీ చీఫ్‌గా ఇటీవల నియమితులైన మహేశ్‌కుమార్ గౌడ్ సైతం ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. హైదరాబాద్ నుంచి బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్.. గురువారం రాత్రికి రిటన్ అయ్యారు.

## హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ స్పందన..
## ఫిరాయింపులపై సంచలన వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12:పార్టీ ఫిరాయింపులపై ఇటీవల తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. నాలుగు వారాల్లో అలాంటి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని.. లేకపోతే తామే సుమోటోగా కేసు స్వీకరించి విచారణ జరుపుతామని హైకోర్టు స్పష్టం చేసింది. తాజాగా ఈ తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. హైకోర్టు తీర్పుపై తామింకా అధ్యయనం చేయలేదని అన్నారు. అందుకే దానిపై ఇప్పుడే స్పందించలేనని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు సైకలాజికల్ గేమ్ ఆడుతున్నారని.. ఎవరి కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఉండదు అని చెప్పారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉండాలని.. కఠినంగా ఉంటే తమ ప్రభుత్వానికి ధోకా లేదు అని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్యాబలం 65గా ఉందని.. ఎవరూ పార్టీ మారకపోతే తమకే మేలు అని వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు తమ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో కూల్చేస్తాం అంటున్నాయి. చట్టం కఠినంగా ఉంటే ఆ పరిస్థితి రాదని గుర్తుచేశారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌లపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే.

"బతకడానికి వచ్చినవాళ్లు" అన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి: రేవంత్ రెడ్డి 2లో

ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ భేటీ.. వెంట భార్య పద్మావతి 2లో


## కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి.. కేటీఆర్, హరీష్‌రావు ఆగ్రహం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, ఆయన అనుచరులు దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా? ఎటు పోతోంది మన రాష్ట్రం? అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్షన్, రౌడీ రాజకీయాలకు తెలంగాణను అడ్డాగా మార్చేస్తుంటే బాధేస్తోందని తెలిపారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి అరికెపూడి గాంధీ గుండాలతో దాడి చేయిస్తారా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఎమ్మెల్యేకు కూడా రక్షణ లేకపోవటమేనా? అని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయపరంగా పోరాడుతున్నందునే కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేశారని తెలిపారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడే. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఉడుత ఊపుల దాడులకు బెదరం.. ఇంతకు మించిన ప్రతిఘటన తప్పదంటూ కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని హరీష్ రావు మండిపడ్డారు. పక్కా ప్లాన్ తోనే కౌశిక్ రెడ్డిపై దాడి జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్యం, ఇది ప్రజా పాలన, ఇది ఇందిరమ్మ రాజ్యం. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడమే కాకుండా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై ఉసిగొల్పి దాడి చేయడం దుర్మార్గంగా అభివర్ణించారు. కాంగ్రెస్ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తాము ఖండిస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో దాడి జరిగిందని ఆరోపించారు. కౌశిక్ రెడ్డికి సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీ అనుచరులు కౌశిక్‌పై రాళ్లు, గుడ్లు, టమోటాలతో దాడి చేశారు. ఎమ్మెల్యేకు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.




## హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

- పోలీస్ వాహనాలను అడ్డుకున్న కార్యకర్తలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసాన్ని ముట్టడించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్న బీఆర్ఎస్ నేతలు
- సీపీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతల బైఠాయింపు.. అరెస్ట్ చేసిన పోలీసులు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తమ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు దాడి చేశారంటూ బీఆర్ఎస్ నేతలు గురువారం హైదరాబాదులో పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద బైఠాయించారు. అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్న డిమాండ్ తో వారు ఆందోళన చేపట్టారు. దాంతో పోలీసులు హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసి తలకొండపల్లి పీఎస్ కు వాహనాల్లో తరలించే ప్రయత్నం చేశారు. అయితే రంగారెడ్డి జిల్లా కొత్తపేట వద్ద పోలీస్ వాహనాలను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి, రేవంత్ రెడ్డి దొంగ, సీఎం డౌన్ డౌన్ అంటూనినాదాలు చేస్తూ పోలీస్ వాహనాలను నిలిపివేశారు. వారు పోలీస్ వాహనాల ముందు బైఠాయించారు. వందల సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు రావడంతో వాహనాలు ముందుకు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. దాంతో వారిని చెల్లాచెదురు చేసేందుకు పోలీసు లాఠీ చార్జి చేశారు. దాంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. దాదాపు రెండున్నర గంటలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోలీస్ వాహనాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది.

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత:పీటీసీ ప్రిన్సిపల్ మధుకర్ స్వామి



**ఇయ్యాల్టి న్యూస్,అంబర్ పేట, సెప్టెంబర్ 12:** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అంబర్ పేట పోలీస్ ట్రేనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ మధుకర్ స్వామి అన్నారు. గురువారం అంబర్ పేట లోని పీటీసీ లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ తో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి.శంకర్ రాజు పాల్గొన్నారు.



## బతకడానికి వచ్చినవాళ్లు అన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి: రేవంత్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12:"బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ... వారికి టిక్కెట్లు ఇవ్వవద్దా? బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నేను తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డని... ఎక్కడి నుంచో వచ్చి మా గడ్డ మీద కూర్చొని సవాల్ విసిరితే చూస్తూ కూర్చుంటామా? అని అరికెపూడి గాంధీని ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలను సీఎం తప్పుబట్టారు. ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కౌశిక్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీ పదవిని తాము ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ చివరి రోజు బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను స్పీకర్ ప్రకటించారని, అప్పుడు ఆ పార్టీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. అలాగే 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ పీఏసీ చైర్మన్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉండగా అక్బరుద్దీన్‌కు ఆ పదవిని ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేస్తయ్

## బండి సంజయ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , సెప్టెంబర్ 12: కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదని కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జనరల్ బజార్ లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సి.కృష్ణ యాదవ్, శ్యాంసుందర్ గౌడ్, డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, సురేందర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, ఏడెల్లి అజయ్ కుమార్,సి.కృష్ణ గౌడ్,మేకల సారంగపాణి,పెద్ది రవీందర్,రాహుల్ చంద్ర, లంకాల దీపక్ రెడీ, రవి ప్రసాద్ గౌడ్, ఆనంద్, హరి, దశరథ్ గౌడ్, కార్పొరేటర్లు కె.ఉమా రమేష్ యాదవ్, వై అమృత, సుచిత్ర, రచన శ్రీ,రవి చారి, బి.దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి ఉత్తమ్ భేటీ..

### వెంట భార్య పద్మావతి



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, సెప్టెంబర్ 12:ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆయన భార్య ఎమ్మెల్యే పద్మావతి గురువారం అమరావతి వెళ్ళి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో భేటీ అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశం మాత్రమేనని, నాల్గోసారి ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపామని మంత్రి ఉత్తమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిద్దరి మధ్య భేటీ సందర్భంగా ఇరు రాష్ట్రాల రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో రెండు తెలుగు రాష్ట్రాలకు జరిగిన నష్టాన్ని కూడా చర్చించుకున్నట్లు తెలిసింది. రెండు రాష్ట్రాల మధ్య సాగునీటి ప్రాజెక్టుల వివాదాలు, భవిష్యత్తుల పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత తదితరాలపైనా చర్చించినట్లు సమాచారం.



## కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , సెప్టెంబర్ 12:కౌశిక్ రెడ్డి మహిళలను కించపరుస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కౌశిక్ రెడ్డికి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.




అంబర్ పేట మహంకాళీ ఆలయం వద్ద యంగ్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి మండపంలో పూజలు చేస్తున్న ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, బీజేపీ సీనియర్ నేత చింతల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12

## విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట.. మధ్యంతర ఉత్తర్వులు జారీ




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12: విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోళ్ల బకాయిల చెల్లింపులపై గత కొంత కాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే రూ.261కోట్లు చెల్లించాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్లో ఫిర్యాదు చేయడంతో విద్యుత్ కొనుగోళ్ల బిడ్‌లో పాల్గొనకుండా ఆ విభాగం అడ్డుకుంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేయగా విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో ఏ ర్పాటు చేసిన గణేశుడి మండపంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు ఎర్రబోలు నరసింహరెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, రామారావు తదితరులు

– ఇయ్యాల్టి న్యూస్,అంబర్ పేట, సెప్టెంబర్ 12



బాగ్ అంబర్ పేట సీఈ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు చేస్తోన్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

– ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12



అంబర్ పేట గోల్నాక డివిజన్ ఖాద్రీబాగ్ హ్యాపీ హెూమ్స్ అపార్ట్ మెంట్ లో ఏర్పాటు చేసిన గణేశుడి మండపంలో పూజలు చేస్తున్న అపార్ట్ మెంట్ ప్రతినిధులు గెంట్యాల శ్రీనివాస్, దినేష్, భగత్, మంజుదేవి, గెంట్యాల సుమంతి, మహేశ్వరి, మౌనిక, విశాలాక్షి, సతీష్, చేతన్ తదితరులు

– ఇయ్యాల్టి న్యూస్,అంబర్ పేట, సెప్టెంబర్ 12

## అంబర్ పేట డివిజన్‌లో జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు



**ఇయ్యాల్టి న్యూస్,అంబర్ పేట, సెప్టెంబర్ 12:** అంబర్ పేట డివిజన్ బీజేపీ సభ్యత్వనమోదు ప్రారంభ కార్యక్రమం ఆ పార్టీ డివిజన్ అధ్యక్షులు దాసోజు నాగభూషణం చారి ఆధ్వర్యంలో పటేల్ నగర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, బీజేపీ నేత జి.ఆనంద్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి పార్టీ సభ్యత్వాలు అందజేశారు. బీజేపీ నాయకులు యశ్వంత్, బిక్షపతి, నవీన్ రెడ్డి, దయాకర్ యాదవ్, భాస్కర్ గౌడ్, మాణిక్ ప్రభు, మైలారం రాజు, శ్రీకాంత్, కృష్ణ ముదిరాజ్,యాదగిరి, పెంటం రాజు, పులి నారాయణ, అయోధ్య రాములు, తిరుపతి గుప్త, రాజు నేత, రత్నప్రభ, జ్యోతి, సరోజమ్మ, శోభ, ఎస్ఎస్ రెడ్డి, మహేష్, చంద్రమౌళి, కిషోర్ యాదవ్, అజయ్ కుమార్, లక్ష్మణ్, రామకృష్ణ, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్, క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024



# సీపీఎం నేత సీతారాం ఏచూరి కన్నుమూత



ఇయ్యాల్టి న్యూస్, ఢ్లి? సెప్టెంబర్ 12: కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి కన్నుమూశారు. ఆయన వయసు 72 ఏళ్లు. సీపీఎం ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ ఎంపీ అయిన ఏచూరి.. ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాలలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు కొన్ని రోజుల నుంచి అక్కడే చికిత్స చేపడుతున్న విషయం తెలిసిందే. శ్వాసకోస సమస్యతో బాధపడుతున్న ఏచూరి గురువారం మరణించినట్లు ఆ పార్టీ ప్రకటించింది. ఆగస్టు 19వ తేదీన ఎయిమ్స్ ఎమర్జెన్సీ వార్డులో ఆయన్ను చేర్పించారు. ఆ తర్వాత ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు మార్చారు. 2015లో సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్ కారత్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. పార్టీ నేత హరికిషన్ సింగ్ సుర్జీత్ వద్ద ఏచూరి ఎదిగారు. వీపీ సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ , యునెటెడ్ ఫ్రంట్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఏచూరి కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ప్రభుత్వానికి సీపీఎం బయటి నుంచి మద్దతు ఇచ్చింది. తొలిసారి ఏర్పడ్డ యూపీఏ ప్రభుత్వానికి కూడా లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఆ సమయంలోనూ ఏచూరి కీలక పాత్రను పోషించాడు. పాలసీ మేకింగ్‌లో కాంగ్రెస్ పార్టీపై ఆయన వత్తిడి తీసుకొచ్చారు. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ)లో ఆయన 1974లో చేరారు. ఆ తర్వాత ఏడాదే ఆయన పార్టీ సభ్యుడిగా మారారు. ఎమర్జెన్సీ సమయంలో అతన్ని అరెస్టు చేశారు.

## ఐ లవ్ యూ అంటూ కవ్వించి..ఆపై రేప్ కేసు పెట్టడం..

# పది మందిని ముంచిన కిలాడీ లేడీ



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, సెప్టెంబర్ 12:ఆ మహిళ పేరు దీపిక. ఆమె ఇప్పటి వరకు 10 మంది పురుషులను వివాహం చేసుకుంది. ఆమె తన కోరిక మేరకు వారితో సంబంధాలు పెట్టుకుంది. కొన్ని రోజులు వారితో ఉండి అనంతరం వారి పై అత్యాచారం ఆరోపణలు చేసిన కేసు పెట్టేది. ప్రస్తుతం కేసు కర్ణాటక హైకోర్టుకు చేరడంతో తీర్పు వెలువరించింది. ఇక్కడ కాఫీ తోట యజమాని నితిన్ (పేరు మార్చాం). అతనిపై కోర్టులో కేసు వచ్చింది. నితిన్ తనను పెళ్లి చేసుకున్నాడని, ఆ తర్వాత వదిలేశాడని ఓ మహిళ ఆరోపించింది. అయితే దీనిపై విచారణ జరిపిన వెంటనే ఆరోపణలు అవాస్తవమని తేలింది. అందుకు భిన్నంగా ఆ మహిళ నిజస్వరూపం అందరి ముందు బయటపడింది. దీనిపై నితిన్‌పై మోపిన అభియోగాలను కొట్టివేయాలని కోర్టు ఆదేశించింది. కొడగు జిల్లాలోని కుశాల్‌నగర్‌కు చెందిన నితిన్, దీపిక.. మైసూర్‌లోని హోటల్ లలిత్ మహల్ ప్యాలెస్‌లో ఒక వ్యాపార పనికి సంబంధించి 2022 ఆగస్టు 28న కలుసుకున్నారు. ఈ సమయంలో ఇద్దరి మధ్య అనుబంధం ఏర్పడింది. కొన్ని నెలల తర్వాత సెప్టెంబర్ 8, 2022న, దీపిక.. నితిన్ పై రేప్ కేసు పెట్టింది. దీంతో కుశాల్‌నగర్ పోలీసులు ఇరువురిని కలిసి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 19, 2022 న దాఖలు చేసిన రెండవ ఫిర్యాదులో నితిన్ తనను వివాహం చేసుకున్నాడని.. వెంటనే తనను విడిచిపెట్టాడని మహిళ పేర్కొంది. ఈ వ్యవహారం కర్ణాటక హైకోర్టుకు చేరింది. కోర్టులో నితిన్ అతని కుటుంబ సభ్యులు దీపిక వేసిన 10వ కేసుకు నితిన్ బాధితుడని వాదించారు. తన కుటుంబ సభ్యులందరినీ బలవంతంగా ఇందులోకి లాగారని వారు తన పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు.అత్యాచారం, క్రూరత్వం, బెదిరింపులు, మోసం తదితర ఆరోపణలపై 2011 నుంచి దీపిక వేర్వేరు భర్తలు/భాగస్వాములపై ??10 ఫిర్యాదులు చేశారని జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. బెంగళూరులోని వివిధ పోలీస్ స్టేషన్లలో చాలా ఫిర్యాదులు నమోదయ్యాయని, చిక్కబళ్లాపూర్, ముంబైలలో ఒక్కో కేసు నమోదైందని చెప్పారు. మూడు కేసుల్లో నిందితులను ట్రయల్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించిందని, దోపిడీ, ఇతర నేరాలకు పాల్పడినట్లు దీపికపై బాధితులు ఐదు ఫిర్యాదులు చేశారని న్యాయమూర్తి తెలిపారు. నిర్దోషిగా విడుదల చేసిన అన్ని ఉత్తర్వుల్లోనూ ఇదే ధోరణి ఉందని కోర్టు పేర్కొంది. పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఫిర్యాదుదారు కోర్టుకు హాజరుకావడం లేదు. ఫిర్యాదుదారుడు ఎటువంటి కారణం లేకుండా చాలా మంది పురుషులు, వారి కుటుంబ సభ్యులపై కేసులు పెట్టింది. ఐపీసీ సెక్షన్ 376 కింద అత్యాచారం ఆరోపణలపై నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. చాలా కాలంగా కస్టడీలో ఉన్న తర్వాత బెయిల్ వచ్చింది.

## ఓరయ్యా.. ఇదేంద్రా బై...


# డాక్టర్ ఆపరేషన్ చేస్తున్నాడు.. నువ్వేమో రీల్స్ చూస్తున్నావ్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12: ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో, వైద్యులు విజయవంతంగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేశారు. అది కూడా రోగిని అపస్మారక స్థితికి చేరుకోకుండానే. ఆపరేషన్ సమయంలో రోగి ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తూనే ఉన్నాడు. అదృష్టవశాత్తు ఆపరేషన్ విజయవంతమైంది. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. త్వరలో ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జి కానున్నారు. కళ్యాణ్ సింగ్ క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఇనిస్టిట్యూట్‌లో ఈ ప్రత్యేకమైన బ్రెయిన్ సర్జరీ జరిగింది. క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లోని న్యూరో సర్జరీ విభాగం చైర్మన్ డాక్టర్ విజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. 56 ఏళ్ల రోగి హరిశంకర్ ప్రజాపతి తన కుటుంబంతో మా వద్దకు వచ్చాడు. హరిశంకర్ కొన్ని రోజులుగా తలనొప్పితో బాధపడుతున్నాడు. నొప్పి చాలా తీవ్రంగా ఉంది. అతనికి ఎడమ చేయి, కాలు చాలా బలహీనంగా ఉంది. రోగికి ఎంఆర్ఐ కూడీ తీశాం. అతడి మెదడులో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈ కారణంగా రోగి తీవ్రమైన తలనొప్పి గురించి ఆస్పత్రిలో చేరారు. ఆపరేషన్ తర్వాత రోగికి పక్షవాతం వచ్చే అవకాశం ఉన్నందువల్ల అవేక్ క్రానియోటమీ అనే కొత్త సాంకేతికతను ఉపయోగించి రోగికి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఇందులో రోగికి మత్తు ఇంజక్షన్ ఇవ్వడానికి బదులు ఆపరేషన్ చేసిన ప్రదేశాన్ని మాత్రమే మత్తుగా మారుస్తారు. ఈ టెక్నిక్‌తో ఆపరేషన్ చేయడం ద్వారా.. చేతులు, కాళ్ళ నరాలను రక్షించవచ్చు. రోగి, కుటుంబం నుండి సమ్మతి పొందిన తరువాత అతని ఆపరేషన్ జరిగిందని డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ సమయంలో రోగి తన చేతులు, కాళ్ళను కదిలిస్తూనే ఉన్నాడు. ఆపరేషన్ సమయంలో మొబైల్ ఫోన్‌లో రీళ్లను చూశాడు. తన చేతులు, కాళ్ళను నిరంతరం ఊపుతూనే ఉన్నారు. ఈ సమయంలో న్యూరోసర్జన్ సంక్లిష్ట శస్త్రచికిత్సలు చేయడంలో విజయం సాధించారు. ఇన్స్టిట్యూట్ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ దేవాశిష్ శుక్లా మాట్లాడుతూ.. ఆపరేషన్ సమయంలో మొత్తం మెదడు మ్యాపింగ్ నరాల పర్యవేక్షణ యంత్రంతో జరిగింది. దీని కారణంగా చేయి, కాలు, నరాలను రక్షించడం ద్వారా కణితిని విజయవంతంగా తొలగించారు. ఈ ఆపరేషన్ విజయవంతం చేసినందుకు శుక్లా న్యూరోసర్జరీ బృందాన్ని అభినందించారు.

## చేసుకోబోయే వాడికి రూ.80 లక్షల ప్యాకేజీ

# ఇంకా.. విడాకులు తీసుకున్న 39 ఏళ్ల మహిళ పెద్ద లిస్ట్ వైరల్




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12: భారతీయ వివాహ వ్యవస్థలో బిన్నమైన వాతావరణం నెలకొంది. ఓ వైపు కట్నం సరిపోలేదంటూ డిమాండ్ చేసే వరుడు, వరుడి తల్లి దండ్రులు మరోవైపు తమ పిల్లని ఇవ్వాలంటే వరుడుకీ లక్షల జీతం, కోట్ల ఆస్తులు ఉండాలని గొంతెమ్మ కోర్కెలు కోరే వధువు తల్లిదండ్రులు.. ఇలా రకరకాల వ్యక్తులకు సంబంధించిన వార్తలు వింటూనే ఉన్నాం.. తాజాగా ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. ఓ మహిళ తనకు వరుడు కావాలని.. అయితే కండిషన్స్ అప్లై అంటూ ఓ పోస్ట్ చేసింది. అందులో తనకు కాబోయే భర్తలకు ఏడాదికి రూ.30 లక్షలు జీతం రావాలని.. ఆ యువకుడికి తల్లిదండ్రులు ఉండకూడదని, 3 బిహెచ్‌కే ఇల్లు కావాలని పోస్ట్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట్లో ఓ రేంజ్‌లో చక్కర్లు కొడుతోంది.వరుడు కావాలని అంటూ ఓ పోస్ట్ చేసిన మహిళ బీఈడీ డిగ్రీ చదువుకుంది. ఉద్యోగం చేస్తూ సంవత్సరానికి రూ. 1.3 లక్షలు సంపాదిస్తోంది. అంతేకాదు ఇందుకు ముందు పెళ్లి భర్తతో వివాదాలు ఏర్పడి విడాకులు కూడా తీసుకుంది. అయితే ఇప్పుడు ఆ మహిళ రెండో పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. అందుకోసం వరుడు కావాలంటూ ఆన్ లైన్‌లో ఓ ప్రకటన ఇచ్చింది. అందులో తనకు కాబోయే వరుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఎంబీఏ, ఎంస్ చేసి కనీసం సంవత్సరానికి రూ.30లక్షల వార్షిక వేతనం కలిగి ఉండాలని.. ఆ యువకుడు భారతదేశం, యుఎస్ లేదా యూరప్‌లో పని చేయాలనీ జీవిత భాగస్వామి కోసం వెతుకుతోంది. పెళ్లి చేసుకోవడానికి రూ. 30 లక్షలు ఉంటే సరిపోదు.. అతనికి తల్లిదండ్రులు ఉండకూడదు.. ఒకవేళ అతనికి తల్లిదండ్రులు ఉంటే పెళ్లి తర్వాత అతనితో తల్లిదండ్రులు ఉండకూడదు లేదా విడివిడిగా ఉండాలని చెప్పింది. ఇక ఉండడానికి సొంతంగా 3 బీహెచ్ కే ఇల్లు ఉండాలి. ఇంటి పనులు చేయడానికి ఎప్పుడూ ఒక పని మనిషి అందుబాటులో ఉండాలి. ఇలాంటి అర్హతలు ఉన్న వరుడి ఉంటె తనని సంప్రదించాలని పేర్కొంది ఆ మహిళ.


# తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. టేలర్ స్విఫ్ట్‌పై డొనాల్డ్ ట్రంప్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:పాప్ స్టార్ టేలర్ స్విఫ్ట్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ప్రత్యర్థి కమలా హారిస్ కు టేలర్ స్విఫ్ట్ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. తాను కమలాకే ఓటు వేస్తానని వెల్లడించారు.అయితే, టేలర్ ప్రకటనను ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ప్రకటనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టేలర్ కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 'నేను టేలర్ అభిమానిని కాదు. ఆమె ఎప్పుడూ డెమోక్రాట్లనే సమర్థిస్తున్నట్లు అనిపిస్తోంది. అందుకు ఆమె భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అంటూ ( ట ం ప్ వ్యాఖ్యానించారు. కాగా, ఈ ఎన్నికల్లో తాను కమలా హారిస్‌కే మద్దతు ఇస్తానని టేలర్ బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్, టిమ్ వాజ్‌కు ఓటు వేస్తాను. దేశ ప్రజల హక్కుల కోసం కమలా పోరాడుతున్నారు. మన హక్కులు మనకు కావాలంటే ఒక వారియర్ అవసరమని భావిస్తున్నాను. గందరగోళంతో కాకుండా ప్రశాంతంగా దేశం కోసం ఏదైనా సాధించొచ్చని నమ్ముతున్నాను. అందుకే నేను కమలా హారిస్‌కే మద్దతు ఇస్తున్నాను. ఎంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాను' అని తన సోషల్ మీడియా పోస్టులో టేలర్ వెల్లడించారు.

## అమెరికా దౌత్యవేత్త డొనాల్డ్ లూతో రాహుల్ గాంధీ భేటీ.. ఎవరితను?

# బంగ్లా, పాక్‌లో ఏం చేశాడు..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:అమెరికాలో రాహుల్ గాంధీ పర్యటన వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే సిక్కు, రిజర్వేషన్ వ్యాఖ్యలపై ఆయనపై బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. మరోవైపు సిక్కులు నిన్న సోనియాగాంధీ ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. ఇదిలా ఉంటే, రాహుల్ గాంధీ కలుస్తున్న వ్యక్తులపై కూడా ఆందోళన నెలకొంది. భారత బద్ధవ్యతిరేకి, పాకిస్తాన్ అంటే ప్రేమ కలిగిన అమెరికా చట్టసభ సభ్యురాలు ఇల్హాన్ ఒమర్‌తో రాహుల్ గాంధీ భేటీ కావడం వివాదంగా మారింది. పలు సందర్భాల్లో భారత వ్యతరేక తీర్మానాలను ప్రవేశపెట్టిన ఈమెతో రాహుల్ గాంధీ భేటీ అవ్వడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆర్టికల్ 370 రద్దను వ్యతిరేకించడంతో పాటు అమెరికా చట్టసభలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని కూడా వ్యతిరేకించింది.ఇదిలా ఉంటే, తాజాగా రాహుల్ గాంధీ కలిసిన వ్యక్తుల్లో డొనాల్డ్ లూ అనే అమెరికన్ దౌత్యవేత్త కూడా ఉన్నాడు. ఇతను అమెరికా ప్రభుత్వం తరుపున సౌత్ ఏషియా, సెంట్రల్ ఏషియా వ్యవహారాల అసిస్టెంట్ కార్యదర్శిగా ఉన్నాడు. అయితే, ఇతడిని కలిస్తే సమస్య ఏంటని చాలా మంది అనుకోవచ్చు కానీ, ఇతను వెళ్లిన ప్రతీచోట ప్రభుత్వాలు దిగిపోవడం, తిరుగుబాటు రావడం జరిగింది.ప్రస్తుతం రాహుల్ గాంధీ, డొనాల్డ్ లూ భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ పర్యటనపై మెకికా విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. ఈ భేటీ సాధారణ సమావేశాల్లో భాగంగానే జరిగిందని చెప్పారు. ఈ డొనాల్డ్ టూ సెప్టెంబర్ ఈ వారంలో బంగ్లాదేశ్, ఇండియాలో పర్యటించబోతున్నారు. ఇండియా-అమెరికా మధ్య జరిగే 2o2 విదేశాంగ, డిఫెన్స్ మంత్రిత్వ శాఖల మధ్య జరిగే సమావేశంలో ఈయన పాల్గొనబోతున్నారు.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై నేడు 'సుప్రీం' తీర్పు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12:లిక్కర్ స్కాం కేసులో బెయిల్ కోరుతూ ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేడు శుక్రవారం తీర్పును వెలువరించనుంది. చివరిసారిగా ఈనెల 5న న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్‌పై వాదనలు విన్నది. సీబీఐ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు వాదనలు వినిపించారు. బెయిల్ విషయంలో కేజ్రీవాల్ వాదనను తోసిపుచ్చారు. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి వాదనలు వినిపిస్తూ.. "కేజ్రీవాల్ దేశం విడిచి వెళ్లే ఛాన్సే లేదు. ఆయన కరుడుగట్టిన నేరగాడు కాదు. బెయిల్ ఇచ్చినా కేజ్రీవాల్ ఢిల్లీలోనే ఉంటారు" అని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు బెంచ్ ఈ పిటిషన్‌పై తీర్పును సెప్టెంబరు 13వ తేదీకి రిజర్వ్ చేసింది. లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చినందున..ఇక కేజ్రీవాల్‌కు బెయిల్ వస్తుందా ? రాదా ? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. అవినీతి కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ ఇంతకుముందు ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఆయనకు బెయిల్ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కేజ్రీవాల్ ఆశ్రయించారు.

## సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ ఇంట్లో గణేశ్ పూజకు ప్రధాని మోదీ

# చెలరేగిన తీవ్ర రాజకీయ దుమారం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇంట్లో గురువారం జరిగిన గణేశ్ పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడంపై తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంపై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రధాని, చీఫ్ జస్టిస్ కలయిక ఆందోళనకర సందేశాన్ని పంపుతోందని విపక్ష నాయకుల్లో ఒక వర్గం ఆరోపించింది. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ స్పందిస్తూ... ఇలాంటి సమావేశాలు సందేహాలను రేకెత్తిస్తాయని వ్యాఖ్యానించారు. శివసేన యూబీటీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మధ్య వివాదానికి సంబంధించిన కేసు నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నాయని, అయితే ప్రధాని ఇప్పటివరకు ఎంత మంది ఇళ్లకు వెళ్లారో తన వద్ద సమాచారం లేదని అన్నారు. ఢిల్లీలో చాలా చోట్ల గణేశ్ ఉత్సవాలు జరుగుతాయని, అయితే ప్రధాని మాత్రం చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లారని, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి ఇద్దరూ కలిసి హారతి ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకులు, రాజకీయ నాయకులను ఈ విధంగా కలుస్తూ ఉంటే ప్రజలకు సందేహాలు కలుగుతాయని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

# సరికొత్త గరిష్ఠానికి చేరుకున్న స్టాక్ మార్కెట్ సూచీలు..




ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, సెప్టెంబర్ 12:భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీ లాభాల్లో ముగిసింది. సెన్సెక్స్ 1,439 పాయింట్లు లాభపడి 82,962 వద్ద... నిఫ్టీ 470 పాయింట్లు ఎగిసి 25,388 వద్ద స్థిరపడింది. 2,228 స్టాక్స్ లాభాల్లో... 1,564 స్టాక్స్ నష్టాల్లో ముగియగా, 103 స్టాక్స్‌లో ఎలాంటి మార్పు లేదు. సెన్సెక్స్ ఓ సమయంలో 1,500 పాయింట్లు లాభపడింది.సెన్సెక్స్, నిఫ్టీ గురువారం ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకాయి. దీంతో మొదటిసారి సెన్సెక్స్ 83 వేల పాయింట్లను దాటింది. అయితే చివరకు ఈ మార్కుకు కాస్త దిగువన ముగిసింది. మార్కెట్ ర్యాలీతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6.6 లక్షల కోట్లు పెరిగి రూ.467.36 లక్షల కోట్లకు చేరుకుంది.నిఫ్టీ-50 స్టాక్స్‌లో హిండాల్కో, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ లాభాల్లో ముగిశాయి. నెస్లే మాత్రమే నష్టాల్లో ముగిసింది. అన్ని రంగాలు కూడా ఈ రోజు లాభాల్లోనే ముగిశాయి. మెటల్స్, ఆటోమొబైల్స్, క్యాపిటల్ గూడ్స్, టెక్నాలజీ, పవర్ రంగాలు 2 శాతం నుంచి 4 శాతం వరకు లాభపడ్డాయి. మిడ్ క్యాప్ సూచీలు 1 శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీలు 0.8 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ మెటల్ 3 శాతానికి పైగా లాభపడింది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

చూసి ముర్వాలే

https://epaper.eyyaltynews.com/

04

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

# నా సినిమాలను డబ్ చేయకండి

## మహేశ్ బాబు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి, టాలీవుడ్ హీరో మహేశ్‌బాబు కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. రీసెంట్‌గా ఈ చిత్రం శరవేగంగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు తెలిసింది. అయితే ఈ సినిమా స్టార్ట్ కాకముందే సూపర్ స్టార్ మహేశ్ బాబు ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఎస్ఎస్ఎంబీ 29 ముందు తాను నటించిన ఏ సినిమాను కూడా హిందీలో డబ్ చేయవద్దని మహేశ్ కోరినట్లు తెలుస్తుంది. హిందీ ప్రేక్షకులను రాజమౌళి సినిమాతోనే పలకరించాలని ప్రిన్స్ ఫిక్స్ అయినట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాను నటించిన పాత సినిమాలను డబ్ చేయవద్దని నిర్మాతలు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.



## జబ్బలు చూపిస్తూ మత్తెక్కిస్తోన్న పూజా హెగ్డే. అందాల కొలతలు కొలుచుకోమంటూ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: వరుస ఫ్లాపులతో సతమతమవుతోన్న పొడుగుకాళ్ల సుందరి పూజా హెగ్డే హాట్ హాట్ ఫోటోలతో కుర్రకారును రెచ్చగొడుతోంది. ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్స్‌టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి

## స్టైలిష్ లుక్స్‌లో అనన్య పాండే..

### ఎప్పుడూ బ్యూటీనే అంటోన్న ఫ్యాన్స్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: కాల్ మీ బే మూవీ ప్రమోషన్స్‌కి అనన్య వేసుకువస్తున్న ఔట్‌ఫిట్స్‌కి ఫ్యాషన్ ప్రేమికుల్లో మంచి క్రేజ్ ఉంది. ఇంతకీ ఆ అవుట్‌ఫిట్స్ ఎట్లున్నదో చూసేయండి మరి.

## మన్మథుడు హీరోయిన్ అన్షు లేటెస్ట్ ఫోటోస్ .....

### సినిమా వచ్చి 22 ఏళ్లు అయినా అందం తగ్గట్లేదుగా



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: మన్మథుడు హీరోనే కాదు.. హీరోయిన్? కూడా ఇప్పటికీ యంగ్?గానే ఉంది అనిపించేలా అన్షు తన లేటెస్ట్ ఫోటోలు ఇన్?స్టాలో షేర్ చేసింది.

# దేవర సినిమా చూసే వరకు బతికించండి..

## బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఎన్టీఆర్ ఫ్యాన్ వేడుకోలు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే.. ఆయన అభిమాని ఒకరు బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్నాడు. అయితే.. సదరు అభిమాని చివరి కోరిక ఏంటో తెలిస్తే హృదయం ద్రవించకమానదు. తనను బతికించమని అడగడం లేదు. ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా చూసే వరకు బ్రతికించండి చాలు అంటూ వేడుకుంటున్నాడు.వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కౌశిక్(19) 2022 నుంచి బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్నాడు. ఎన్టీఆర్‌కు ఆయన వీరాభిమాని. ప్రస్తుతం అతడు బెంగళూరులోని కిడ్‌వై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దేవర సినిమా చూసేంత వరకు అయినా బతికించాలని సదరు అభిమాని అక్కడి డాక్టర్లను వేడుకుంటున్నాడు. ఈ క్రమంలో తమ కొడుకు చివరి కోరిక తీర్చాలని అతడి తల్లిదండ్రులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హీరో జూనియర్ ఎన్టీఆర్‌లను ప్రాధేయపడుతున్నారు.కౌశిక్ తల్లి సరస్వతి మీడియాతో మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి జూనియర్ ఎన్టీఆర్ అంటే కౌశిక్‌కు ఎంతో ఇష్టం అని తెలిపింది. ఎన్టీఆర్ సినిమా రిలీజ్ అంటే చాలు పండగ చేసుకునేవాడు. రెండు సంవత్సరాలుగా బ్లడ్ క్యాన్సర్‌తో అతడు బాధపడుతున్నాడు. అతడి చికిత్స కోసం రూ.60లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా సెప్టెంబర్ 27న విడుదల కానుంది. అప్పటి వరకు అయినా తనను బతికించమని డాక్టర్లను వేడుకుంటున్నాడు. దీన్ని చూస్తుంటే ప్రాణం పోతుంది అని ఆమె కన్నీరు పెట్టుకుంది. కొరటాల శివ దర్శకత్వంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న మూవీ దేవర. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సల్మాన్ ఖాన్ వాచ్‌లో 714 వజ్రాలు.. ధర ఎంతో తెలిస్తే షాకే...



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: ఆన్ స్క్రీన్, ఆఫ్ స్క్రీన్ .. సందర్భమేదైనా సల్మాన్ ఖాన్ ఎప్పుడూ స్టైలిష్‌గా కనిపిస్తుంటాడు. దుస్తులతో పాటు అతను ధరించే వాచ్ లు, బ్రేస్ లెట్స్ ఎప్పుడూ స్పెషల్ గానే ఉంటాయి. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ తరచూ ఖరీదైన వాచ్‌లతో కనిపిస్తుంటాడు. అందులోనూ వజ్రాలు పొదిగిన వాచీలు అంటే సల్మాన్‌కు చాలా ప్రీతి. అలా తాజాగా జాకబ్ అండ్ కో బిలియనీర్ 3 లగ్జరీ వాచ్‌ను ధరించాడీ బాలీవుడ్ సూపర్ స్టార్. అంతేకాదు. అంతేకాదు ఈ కంపెనీ వ్యవస్థాపకుడు జాకబ్ అరబోను ఆలింగనం చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియోను జాకబ్ స్వయంగా సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశాడు. దీంతో ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఈ వాచ్ స్పెషాలిటీ ఏంటంటే..ఇందులో వందల కొద్దీ వజ్రాలు ఉన్నాయి. ఈ వాచ్ లో 152 తెల్లని వజ్రాలు ఉన్నాయి. ఒక్కో విభాగంలో 76 వజ్రాలు ఉంటాయి. అలాగే బ్రాస్‌లెట్‌లో 504 వజ్రాలు ఉన్నాయి. అలా మొత్తం కలిపి వాచ్‌లో 714 వజ్రాలు ఉన్నాయి. ఈ వాచ్ ధర సుమారు రూ.41.5 కోట్లు. ఈ వీడియో చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. ఈ వాచ్ అమ్మితే 5 రోల్స్ రాయిస్ లు వస్తాయంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే సల్మాన్ ఖాన్ ఈ వాచ్ కొనలేదని తెలుస్తోంది. జాకబ్ తన స్వహస్తాలతో 714 వజ్రాలు పొదిగిన గడియారాన్ని సల్మాన్‌కు అలంకరించాడు. అనంతరం ఇద్దరూ కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. అయితే సల్మాన్ తల్చుకుంటే ఈ ఖరీదైన వాచ్ కొనుక్కోవడానికి ఎక్కువ సమయం పట్టదంటున్నారు అభిమానులు.

## 'అర్జున్ రెడ్డి' బ్యూటీ హాట్ షో.. చూస్తే మతిపోవాల్సిందే!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12: 'అర్జున్ రెడ్డి' బ్యూటీ షాలినీ పాండే మరోసారి హాట్ షోతో రెచ్చిపోయింది. బ్లాక్ డ్రెస్ లో అందాల ఆరబోస్తూ ఆకట్టుకుంది. అమ్మడు ఫోటోలు చూసి కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.